విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 31, అక్టోబరు 2025

మంత్రి బీసీపైనే ఆశలన్నీ

- నాపరాయి సమస్య పరిష్కారం కోసం ఎదురుచూపులు
- ప్రైవేట్‌కు రాయల్టీ వసుళ్ళ అప్పగింతతో కష్టాలు
- ఆదుకోవాలని గనుల యజమానులు, కార్మికులు వేడుకోలు
- నేడు మండలానికి మంత్రి బీసీ రాకతో ప్రాధాన్యత

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కొలిమిగుండ్ల మండలానికి శుక్రవారం విచ్చేస్తుండడంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇటీవల ప్రభుత్వం ఖనిజాలపై రాయల్టీ వసూళ్లను సుధాకర్ ప్రైవేట్ సంస్థకు టెండర్ల రూపంలో అప్పగించడంతో నాపరాయి పరిశ్రమ నెల రోజులుగా తీవ్ర ఒడిదుడుకులకు గురవుతున్నది. రాష్ట్రంలోనే బనగానపల్లి నియోజకవర్గం నాపరాతి నిక్షేపాలకు ప్రసిద్ధి గాంచింది. నియోజకవర్గంలోని బనగానపల్లి, అవుకు, కొలిమిగుండ్ల మండలాలలోని వేలాదిమంది ప్రత్యక్షంగా పరోక్షంగా పరిశ్రమపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. ప్రైవేట్ అప్పగింతతో పేదోడి రాయిగా పేరుందిన నాపరాయి పరిశ్రమ మరింత కష్టాల కడలిలోకి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కొలిమిగుండ్ల మండల పర్యటనకు రాను ఉండటంతో నాపరాయి గనుల యజమానులు, కూలీలు, కార్మికులు, పాలిష్ ఫ్యాక్టరీ యజమానులు కూలీలు లారీ ట్రాక్టర్ల లోడింగ్ అన్లోడింగ్ కార్మికులందరూ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం దొరుకుతుందని కొండంత ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇక్కడి నాపరాయిపైనేపై మండలాలలోనే కాక అనంతపురం జిల్లా తాడపత్రి ప్రాంతంలో వేలాదిగా పాలిష్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇప్పటికే నాపరాయి పరిశ్రమ విద్యుత్ చార్జీలు, రాయల్టీ ఇలాంటి సమస్యతో కొట్టుమిట్టాడుతూ నష్టాలలో గిట్టుబాటు కాక యజమానులు ఫ్యాక్టరీలు శాశ్వతంగా మూతపడుతున్న పరిస్థితులు నెలకొన నేపథ్యంలో రాయల్టీ వసూళ్లు ప్రవేట్ సంస్థకు అప్పగించడంతో ఎటు పాలుపోని పరిస్థితి నెలకొంది. సెప్టెంబర్ చివరి వరకు ఒక ట్రాక్టర్కు రు 600 లు రాయల్టీ చెల్లింపుతో నాపరాల్ల సరఫరా జరిగేది. అక్టోబర్ మొదటివారం నుండి ప్రవేట్ సంస్థకు అప్పగించడంతో ఒక ట్రాక్టర్‌కు ఐదారు టన్నుల లోడ్‌కే రూ.1200ల పైగా రాయల్టీ చెల్లిస్తూ రావడంతో గనుల యజమానులు కార్మికులు ఆందోళన చెందుతున్నారు. నియోజవర్గ వ్యాప్తంగా ఎక్కడకక్కడ ప్రవేట్ సంస్థ వారు చెక్ పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు తీవ్రం చేశారు. నాపరాలతోపాటు, గ్రామాలలో సొంత ఇండ్లకు తరలించే గ్రావెల్ కూడా రాయల్టీ అడుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో సమస్య తీవ్ర రూపం దాల్చుతున్నది. ఈ నేపథ్యంలో గనుల యజమానులు, కూలీలు చాలావరకు గనుల పనులను ఆపేశారు. దీంతో వేలాదిమంది ఉపాధి లేక వస్తులుండే పరిస్థితి నెలకొంది. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కొలిమిగుండ్ల మండల పర్యటనకు రానుండడంతో తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని గనుల యజమానులు కూలీలు కొండంత ఆశగా ఎదురుచూస్తున్నారు.

నష్ట పోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లిస్తాం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గురువారం విస్తృతంగా పర్యటించారు. కోవెలకుంట్ల, సంజామల మండలాల్లో తుఫాను వల్ల దెబ్బ తిన్న పంట పొలాలను ప్రత్యేకంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం అండగా ఉంటుందని నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని అన్నారు. మొదటగా కోయిలకుంట్ల మండలం బిజినేముల గ్రామంలో పంటల నష్టాన్ని పరిశీలించిన మంత్రి అనంతరం చిన్నకోపెర్ల, వల్లంపాడు గ్రామాలకు వెళ్లేందుకు వాగులో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ వాగులు దాటి నష్టం జరిగిన ప్రాంతాలకు వెళ్లి పరిశీలించారు. కోవెల కుంట్ల పట్టణంలోని స్వామి నగర్‌లో ఇళ్లల్లోకి వచ్చిన వరద నీటిని పరిశీలించి, స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు, వాటర్ ప్లాంట్‌ను మంత్రి పరిశీలించారు. అనంతరం గుళ్లదుర్తి, సంజామలలో తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. సంజామల ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నియోజకవర్గంలోని 6821 హెక్టార్లలో వరి, సెనగ, మినుము, కంది, మొక్కజొన్న, మిరప, పత్తి తదితర పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ అధికారులు పంట నష్టం పరిహారాన్ని ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని వరద తీవ్రత తగ్గిన తర్వాత ఇంకా పంట నష్టం జరిగి ఉంటే గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందన్నారు.

రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

విశాలాంధ్ర - చాగలమర్రి : రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లబతుల కార్తీక్ పేర్కొన్నారు. మండలంలోని నేలంపాడు గ్రామంలో మొంథ తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న మొక్కజొన్న, బెండ, జూట్, తదితర పంటలను ఆయన గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపీడీఓ తాహీర్ హుసేన్, ఏఓ రంగనేతాజీ, టిడిపి నాయకులు మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, ఒంటెద్దు వెంకటేశ్వరరెడ్డి, జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

కూలిన మట్టిమిద్దే.. వృద్ధురాలికి గాయాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని నాగిశెట్టిపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రంగమ్మ నాయుడుకు చెందిన మట్టి మిద్దే గురువారం కూలిపోయింది. ఘటనలో అతని తల్లి బాలమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. బాలమ్మ గవానిని మూయదానికి మిద్దె పైకి వెళ్ళగా కురిసిన వర్షాలకు మట్టిమిద్దె పూర్తిగా తడిచిపోవడంతో దంతెలు విరిగి మిద్దే కూలిపోయింది. ఈ ప్రమాదంలో బాలమ్మ కింద పడిపోయింది. ఇంట్లోని వస్తువులు దాన్యము దెబ్బతిన్నాయి. గాయపడ్డ ఆమెను చికిత్స నిమిత్తం కొలిమిగుండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుమారుడు రంగమ్మ నాయుడు తెలిపారు.

మొక్కజొన్న క్వింటాకు రూ.2400 చెల్లించాలి

విశాలాంధ్ర - రుద్రవరం: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2400లతో రైతులు పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని కోటకొండ ఎంపీటీసీ భగవాన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మండలంలోని కోటకొండ గ్రామ పరిసర ప్రాంతాలలో రైతులు పండించి రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న గింజలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్క జొన్న రైతులు అధికంగా నంద్యాల జిల్లాలో పండించడం జరిగిందన్నారు. ప్రస్తుత తుఫాను ప్రభావం వల్ల పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రైతులు పండించిన మొక్క జొన్న గింజలను ఇతనల్ హైడ్రోజన్, మద్యం తయారీకి, చేపలకు, కోళ్ల ఫోరమ్ లకు ధాన్యంగా ఎక్కువగా వాడతారన్నారు. అందువల్ల మొక్కజొన్న పంటకు మంచి గిరాకీ ఉంటుందన్నారు. మండలంలో రైతులకు, వ్యాపారస్తులకు మధ్య దళారులు రైతులను మోస పూరితంగా గింజలు తడిసి మొలకలు వస్తున్నాయని, ఇలా అనేక మాటలు చెప్పి, అతి తక్కువ ధరలకు రైతుల నుండి కొనుగోలు చేసి, రైతులను అప్పుల పాలు చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400 తక్షణమే కొనుగోలు చేసేందుకు గ్రామాల్లో కేంద్రాలు ఏర్పటు చేసి పంటను కొనుగోలు చేయాలన్నారు.

ఎన్నికలపై విద్యార్థులకు మాక్ పోలింగ్

విశాలాంధ్ర- అవుకు: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం ఎన్నికలపై మాక్ పోలింగ్ నిర్వహించారు. అజెండా ఏమిటి, నామినేషన్ ఎలా వేయాలి, నామినేషన్ ఉపసంహరణ, ఎన్నికల మేనిఫెస్టో, బ్యాలెట్ బాక్స్‌ను తయారు చేయటం, బ్యాలెట్ పేపర్స్, ఓటర్ ఐడి కార్డులు సొంతంగా చేయడం వంటి అంశాలను ప్రత్యక్షంగా చేసి అవగాహన కల్పించారు. మాక్ పోలింగ్ నిర్వహించుటకు సహాయపడిన విజయ కుమారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి అభినందించారు. పోలింగ్ ఆఫీసర్గా హరిప్రియ, ఏపీవోగా మీనా మోక్ష సాయి, ఏపీవోలు, ఓపిఓలు, ఏజెంట్లు, మహిళా పోలీసులు, రూట్ ఆఫీసర్లు, మొదలగువారు విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించేందుకు పాఠశాల సిబ్బంది విజయలక్ష్మి, యమునా బాయి, రాధిక, పుష్పవతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్‌పరీక్ష నుండి మినహాయించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుండి మినహాయించాలని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్, రాష్ట్ర వెబ్సైట్ కమిటీ కన్వీనర్ నాగేంద్ర కుమార్‌లు డిమాండ్ చేశారు. గురువారం చాగలమర్రి మండల శాఖ అధ్యక్షులు మస్తాన్ బాష అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ఆర్థిక కార్యదర్శి మహబూబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాల,కస్తూరిబా గురుకుల పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలతో పాటు మండలం లోని పెద్దవంగలి, చింతల చెరువు, చిన్నవంగలి ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలలో సభ్యత్వపు నమోదు కార్యక్రమం నిర్రహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో అనుభవము కలిగినటువంటి ఉపాధ్యాయులకు అర్హత పరీక్షలు పెట్టడం అనేది తగదని వారు తెలిపారు. కస్తూరిబా ఉపాధ్యా యులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ.30 వేల కోట్లు ఆర్థిక బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని దానివల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివలక్ష్మి, సుబ్బ రాయుడు, సుధాకర్ గుప్తా, కస్తూరిబా ఎస్ఓ స్వప్న కుమారి, ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాష, సీనియర్ నాయకులు అంబటి రాజశేఖర్ రెడ్డి, శేషాద్రి, నరసింహులు, సురేశప్ప, ఐడి కృష్ణశాస్త్రి, శ్రీనాథ్ రెడ్డి, గురు చంద్రుదు పాల్గొన్నారు.

మొంథ తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - మహానంది : మహానంది బండి ఆత్మకూరు మండలాల్లో అధిక వర్షాల వల్ల నష్టపోయిన వరి, మొక్కజొన్న, అరటి, పసుపు, రైతులను ఆదుకోవాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పంట నష్టం జరిగిన ప్రాంతాలను సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. నంద్యాల డివిజన్ పరిధిలోని బండి ఆత్మకూరు. మహానంది. మండలాలలో గత మూడు రోజుల వల్ల అధిక వర్షాలవల్ల వరదల వల్ల నష్టపోయిన అరటి, పసుపు, మొక్కజొన్న,వరి, రైతులను జిల్లా కలెక్టరు రెవెన్యూ అధికారులు పరిశీలించి, నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న డిమాండ్ చేశారు.

నిండా మునిగిన రైతులు : నంద్యాల డివిజన్ పరిధిలోని పలు మండలాలలో గత మూడు రోజులుగా మొంథా తుఫాన్ వల్ల జనజీవనం అస్తవస్తమై కాలువలు పొంగి పొర్లి జలమైన లోతట్టు ప్రాంతాలు చేతికొచ్చే సమయంలో వరి మొక్కజొన్న వర్షపురైతులు అరటి తోటల్లో నిలిచిన వర్షపు నీరు అధిక గ్రామాలలో వరదనీరు వల్ల గ్రామాల ప్రజలు రైతులు త్రీవంగా నష్టపోయి ఇబ్బందులు గురికావడం బాధాకరమని అన్నారు. కొన్ని మండలాల్లో ఒకవైపు రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు కార్యాలయాల్లో కాలాయాపన చేయడం దుర్మార్గమైనదని కేవలము జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు సంబంధించిన అధికారులు మాత్రమే చొరవ చూపారని మిగతా అధికారులు మాత్రం కార్యాలయలకే పరిమితమయ్యారని వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారులు నంద్యాల డివిజన్ పరిధిలో మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన గ్రామాలను ప్రజలను రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహానంది మండల కార్యదర్శి ఆర్.సామేలు, రైతు సంఘం మండల కార్యదర్శి గురుమూర్తి పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: డంపింగ్ యార్డ్ నిర్వహణను అధికారులు సక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. బనగానపల్లెలోని రవ్వలకొండ రోడ్డులో డంపింగ్ యార్డును మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ కు వచ్చే వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ నాగ శ్రీనివాసులు, ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, మంత్రి పిఏ మురళీ మోహన్ రెడ్డి, రామలింగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అల్పాహారం అందజేత

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: పట్టణంలోని గాయత్రి నగర్ సమీపంలో తుఫాను భారీ వర్షాలతో నీటిలో మునిగిపోయి. నిరాశ్రయులైన నిరాశ్రయులైన 60 మంది కుటుంబాలకు మున్సిపల్ అధికారులు గురువారం అల్పాహార పొట్లాలను అందజేశారు. ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాల స్వామి, సిబ్బంది కృష్ణ, శివారెడ్డి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

శ్రామికులందరని అక్షరాసులుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - అవుకు: శ్రామికులందరిని అక్షరాశులుగా తీర్చి దిద్దడానికి కృషి చేయాలని వయోజన విద్య నోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్త్రీ శక్తి భవనంలో ఏపీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఏ వలంటీర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ వయోజన విద్యను విజయవంతం చేసే బాధ్యత వాలంటరీ అన్నారు. వాలంటీర్లకు కేటాయించిన పదిమంది నిరక్షరాశులను సెంటర్‌కు రప్పించి విద్యను బోధించాలని అన్నారు. వాలంటీర్లకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓటు వెంకటేశ్వర రెడ్డి, వయోజన విద్య మండల ఇన్చార్జి పర్యవేక్షకులు ఆది నరసింహ, వెలుగు సీసీలు నాగరాజు పాల్గొన్నారు.

ఇటుకల బట్టి నిర్వహకుడు యోహాను ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: మొంథా తుఫాన్ దాటికి వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ఆత్మకూరు మండలం సంజీవ్ నగర్ తండాకు చెందిన భక్తుల యోహాను అనే వ్యక్తి 2022లో జీవన ఉపాధి నిమిత్తం తమ కుటుంబంతో ఆత్మకూరు పట్టణ శివారులలో ఇటుకల బట్టి పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ తరుణంలో గత 2024 అకాల వర్షాలు కారణంగా భవనాసి వాగు పొంగి తన ఇటుకల బట్టి తయారు సామాగ్రి మొత్తం కొట్టుకపోయిందని ఏ అధికారి కూడా నన్ను పట్టించుకోబోలేదని, ఈ సంవత్సరం ఈ మొంథా తుఫాన్ దాటికి నేను తెచ్చుకున్న మెటీరియల్ మొత్తం కొట్టుకపోయిందని స్థానికంగా పరిశీలించడానికి వచ్చిన అధికారులు నా వైపు చూడను కూడా చూడడం లేదన్నారు. వారి చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా సరే, తాను భవనాసి వాగు గడ్డ కున్నానని, తనను పట్టించుకోవడమే లేదని, తన జీవనశైలి చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉందని వాపోయాడు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పాములపాడు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా వాటి పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన పాములపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గీత్త జయసూర్య పాల్గొని బాధితులైన వేంపెంట, మద్దూరు, భానుముక్కల, కృష్ణరావుపేట, ఎర్రగూడూరు గ్రామాలకు చెందిన లోకేశ్వర్ రెడ్డిలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత రెడ్డి, టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు కంభం మోహన్ గౌడు టిడిపి మాజీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,ఆదిరెడ్డి, బాలస్వామి పాల్గొన్నారు.

పంటకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఆళ్లగడ్డ మండలంలో పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రారంభించారు. మండలంలోని మిట్టపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనా వేయడంలో తగు సూచనలు సలహాలు ఇస్తూ దిశా నిర్దేశం చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రతి పంటలకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ జిల్లాలో ఉన్న అన్ని నెట్వర్క్ ఆసుపత్రులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి చాంబర్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం గురించి వైద్యాధికారులతో డిడిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించేటట్లు చూడాలని డిఎంహెచ్వోను కోరారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ ఒ.లలిత, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వై.రూపేంద్రనాథ్ రెడ్డి, జిల్లా మేనేజర్ ఆర్. శ్రీధర్, గ్రీవెన్స్ ఉన్న నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: పట్టణం నందు గురువారం సహస్ర ట్రేడర్స్ వద్ద రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధిష్టానం మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పెట్రోల్ బంక్ కూడలి నందు బూత్ కన్వీనర్లు ప్రజల మధ్యన నిర్వహించారు. వైద్య విద్యకు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్నందుకు వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలబడి పేద విద్యార్థికి అందుకోవడానికి కష్టంగా ఉన్నందు వైద్య విద్యను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్నందుకు పోరాటం చేస్తుంది. వైసీపీ కార్యకర్తలు కన్వీనర్లు బనగానపల్లెలోని ప్రతి ఇంటా తిరిగి వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తే ఎలాంటి నష్టాలు జరుగుతాయో అందరికీ అర్థమయ్యేలా వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండలం వైసీపీ అధ్యక్షుడు సన్నల జనార్దన్ రెడ్డి, సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అంబటి రవి కుమార్ రెడ్డి, అత్తర్ జాహిద్ హుస్సేన్,అబ్దుల్ ఫైజ్,తోట బుచ్చిరెడ్డి, జిల్లెళ్ళ శంకర్ రెడ్డి, అనిల్, పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి, దేవుడు, చక్రవర్తి సాదక్, గౌండా నాగరాజు, శ్రీనివాస నాయక్, నీలి శ్రీనివాసులు, ఎర్రగుడి రామ సుబ్బా రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, జి.టి.వెంకట రామిరెడ్డి, క్రిషా పాల్గొన్నారు.

నందికొట్కూరులో ప్రారంభమైన ధార్మిక సప్తాహం

విశాలాంధ్ర - నందికొట్కూరు: మానవజన్మను చరితార్థం చేసుకొనుటకు ప్రతి మాసము ఒక సందేశమేనని, ప్రతి మనిషికి నియమనిష్టలు ఎంతో అవసరమని, మానవుడు బుద్ధిజీవిగా జీవించాలంటే సత్సంగత్వం ఎంతో అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. గురువారం తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని నందికొట్కూరు కోటవీధిలోని శ్రీ వీరభద్ర భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు ధార్మిక సప్తాహాన్ని ప్రారంభించారు. మొదటిరోజు ప్రవచనంలో భాగంగా దమామ్ జగదీశ్ కార్తిక మాస విశిష్టత, దీప, దాన, ఉపవాస మహిమలను గురించి సోదాహరణంగా వివరించి భక్తులను ఆలోచింపజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం నందికొట్కూరు ప్రజల యొక్క సుకృతమని, కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో తితిదే హిందూ ధర్మ ప్రచారమండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, సాయిరాం విద్యాసంస్థల అధినేత పల్లాసుధాకర్ రెడ్డి, వ్యాపారవేత్త మాకాశేషయ్య, కార్పొరేటర్ వీరబొమ్మ రూపాశ్రీనివాస్, మహిళా మండలి సభ్యులు పార్వతమ్మ, వరలక్ష్మి, రజిని, లక్ష్మీదేవి, శారదమ్మ, అర్చకులు శేఖర్, ఎస్. చక్రధర్, మాకా గిరిధర్ బాబు, శరత్ కుమార్ పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ అధ్యక్షుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని కోటగడ్డ వీధిలోని సత్యమ్మ బురుజులో వెలసిన అత్యంత మహిమానిత్వమైన శ్రీ సత్యమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు చాగలమర్రి రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆర్యవైశ్య మహిళలు సత్యమ్మ తల్లికి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: తుఫాన్ ప్రభావంతో నంద్యాల జిల్లా పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా అన్ని మండలాల్లో కూడా పంట నష్టం అంచనాలను రైతుల వారీగా ఎపిఎఐఎం ఎస్ అప్లికేషన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం బండిఆత్మకూరు మండలంలోని సంత జూటూరు, ఏ.కోడూరు గ్రామాలలోని రైతు పంట పొలాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు తన పంట నష్టం వివరాలను గ్రామ వ్యవసాయ అధికారి ద్వారా ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ రైతు ఈ ప్రక్రియలో మినహాయించబడకూడదని, పంట నష్టం అంచనాలు 100 శాతం ఖచ్చితంగా ఉండేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో పొంగిన వాగులు, వంకల నీరు రైతుల పొలాల్లోకి ప్రవహించడంతో విస్తారమైన పంట నష్టం సంభవించిందన్నారు. రైతుల ఆందోళనలను అర్థం చేసుకుని, వారికి తగిన భరోసా కల్పించారు. మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు కలెక్టర్ వెంట ఉన్నారు.

దశాబ్దాలు గడిచినా నూతన బ్రిడ్జిని పూర్తి చేయని అధికారులు

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: తుఫాను వల్ల నందమూరికు వెళ్లే పాత వంతెన శిథిలావస్థకు చేరుకుందని కుందూ నదిపై దశాబ్దాలు గడిచిన నూతన బ్రిడ్జిని అధికారులు పూర్తి చేయలేదని సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అన్నారు. సీపీఐ నాయకులు కాలనీ వాసులతో కలిసి వరద నీటి ప్రవాహంతో గుంతలతో నిండిన వంతెనను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సీపీఐగా అనేక సంవత్సరాలుగా దశాబ్దాల నాటి వంతెన ఎప్పుడు కూలుతుందో ఎప్పుడు శిధిలావస్థకు చేరుతుందో ఏదైనా ప్రాణ నష్టం జరిగితే ప్రభుత్వానిదే అధికారులదే బాధ్యత అని ఎన్నోసార్లు కలెక్టర్‌కి ప్రజా ప్రతినిధులకు తెలియజేశామన్నారు. ఇప్పుడు తుఫాను వల్ల వంతెన శిథిలావస్థకు చేరింది వరద తగ్గిందిగాని, పాత వంతెనపై వాహనాల రాకపోకలు బంద్ చేశారన్నారు. ఇప్పటికైనా మంత్రి, ప్రభుత్వాధికారులు ప్రజాప్రతినిధులు 90 శాతం పూర్తి అయిన కొత్త వంతెనను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ సమితిగా కోరుతు న్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాలనీ వాసులు జాన్, అబ్దుల్లా, రాంబాబు, ఫక్రుద్దీన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 31, అక్టోబరు 2025

ఏప్రిల్ నాటికి మున్సిపల్ భవనం పూర్తి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నూతన కార్యాలయ నిర్మాణ పనులను కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం చిన్నదిగా, ఇరుకుగా ఉన్నందువల్ల పరిపాలనా సౌకర్యాన్ని మెరుగుపరుచేందుకు, ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందించేందుకు కొత్త భవనం తక్షణం పూర్తి చేయాల్సిన అవసరముందని మంత్రి చెప్పారు. రూ.28 కోట్లతో ఈ భవనాన్ని చేపడుతున్నామని, సుమారు 50 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. భవనం 3 అంతస్తులుగా ఉండగా, పూర్తి విస్తీర్ణం సుమారు 3.12 ఎకరాలు ఉందన్నారు. ఇటీవలే తొలి బిల్లులు మంజూరు చేయించానని, ఇక పనులలో ఆలస్యం జరగకుండా వీలైనంత వేగంగా పనులను పూర్తి చేస్తామన్నారు. కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత కార్యాలయం లేనందున నూతన కార్యాలయాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాసౌకర్య దృష్టిలో పెట్టుకొని నిర్మాణ పనులను నాణ్య తతో వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామన్నారు. పాత మున్సిపల్ కార్యాలయాన్ని త్వరలో వెంకటరమణ కాలనీ వద్ద ఉన్న ఫ్రైడ్ ప్లాజాకు తరలించి పాత భవనాన్ని కూల్చ డం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఇంచార్జీ ఎస్ఈ శేష సాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ గిరిరాజ్, టిపిఈ కాశీం వలి, కార్పొరేటర్ కురబ పరమేష్ పాల్గొన్నారు.

ఏపీ రాష్ట్ర పత్తి రైతుల సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా పత్తి సాగు చేస్తున్న రైతుల సమస్యలు, సాంకేతిక పరిజ్ఞానం మరియు మార్కెట్ సదుపాయాలపై చర్చించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పత్తి రైతుల సమ్మేళనం నవంబర్ 18, 19 తేదీలలో ఆదోనిలో జరగనుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య తెలిపారు. గురువారం స్థానిక ఆవకాయ్ కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పత్తి రైతుల సమ్మేళన సమావేశం సీపీఐ పట్టణ కార్యదర్శి టి.వీరేష్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి పి. రామచంద్రయ్యతో పాటు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య హాజరయ్యి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వేలాది మంది పత్తి రైతులు హాజరవుతున్నారని పత్తి సాగులో ఎదురవుతున్న సమస్యలు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల, విత్తనాల నాణ్యత, పురుగుమందుల వినియోగం, వాతావరణ మార్పులు, పత్తి ధరల స్థిరత్వం వంటి ప్రధాన అంశాలపై చర్చించబడుతుందన్నారు. సమ్మేళనం విజయవంతం కావడానికి స్థానిక ప్రజలు, రైతు సంఘాలు, వ్యాపారవేత్తలు కృషి చేయాలన్నారు. రైతు బలపడితే.. రాష్ట్రం బలపడుతుందన్న నినాదంతో ఈ రైతు సమ్మేళనాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని నిర్వాహక సంఘం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, రాజా సాహెబ్, విరుపాక్షి, ఎస్.సుదర్శన్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్రయ్య, పంపన్న గౌడ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్, నాయకులు సత్యనారాయణ, ఏపీ రైతు సంఘం డివిజన్ కార్యదర్శి మదిరి ఎల్లప్ప, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గంగన్న, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి దస్తగిరి, ఆటో యూనియన్ నాయకులు ఈరన్న, రామకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

105వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయండి

విశాలాంధ్ర -ఆలూరు: ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కృష్ణమూర్తి, వి.రంగన్నలు కోరారు. గురువారం కోరమాండల్ కార్మికులతో వారు మాట్లాడుతూ ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆరభవించిందని, భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటీష్ వాళ్ళని దేశం నుండి తరిమి కొట్టడానికి అనేక త్యాగాలు చేసి దేశం కోసం రక్త దర్పణం చేసిందన్నారు. 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని తాలూకాలోని ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు హమాలీ సంఘం నాయకులు ఓబులేసు, బజారప్ప, పెద్ద ఉరుకుందు, ఉచ్చిరప్ప, దూలీ, నల్లన్న, చిన్న గోవిందు తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్, సబ్బులు, నూనె ఇవ్వాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు మునిసిపల్ పరిధిలో పని చేస్తున్నటువంటి రెగ్యులర్ పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్, కొబ్బరినూనె సబ్బులు, చెప్పులు, తొమ్మిదేళ్ల నుండి పెండింగ్లో ఉన్న బట్టల కుట్టు కూలీని ఇవ్వాలని కోరుతూ గురువారం రోజున ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, మున్సిపల్ కార్మికుల నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పని చేస్తున్న రెగ్యులర్ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి రావాల్సిన వస్తువులను, పనిముట్లను ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆనంద్, సుందర్ రాజ్, నబి రసూల్, కుమార్, మారెప్ప, భీమన్న గౌడ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీల ఆగ్రహం

విశాలాంధ్ర - ఆలూరు: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వైసీపీ ఎంపీటీసీలు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో గత 20 రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వీధుల్లో లైట్లు లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం వంటి సమస్యలను సమావేశంలో ఎత్తి చూపారు. ఈ ప్రభుత్వం ఉన్నా గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేవు. అధికారులు ప్రజల సమస్యలపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదు, అని ఎంపీటీసీలు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీరు, లైట్లు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

అనారోగ్యంతో గ్రామ సేవకుడు మృతి

విశాలాంధ్ర- చిప్పగిరి: గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చిప్పగిరి గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు భీమన్న (69) మృతి చెందారు. చిప్పగిరి గ్రామ సేవకుడుగా గత కొన్నేళ్లుగా గ్రామ ప్రజలకు భీమన్న ఎనలేని సేవలు అందించి, గ్రామ ప్రజల మన్ననలను పొందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, కోలుకోలేక గురువారం చిప్పగిరిలో మృతి చెందారు.

ఉపాది కూలి గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర - దేవనకొండ : మండలం నల్ల చెలిమల గ్రామానికి చెందిన చాకలి జయశ్రీ (33) అనే మహిళా గురువారం ఉపాది పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా కళ్ళు తిరిగి నేలపై కుప్ప కూలింది. సహచర కూలీలు వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి, గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో నల్లచెల్లమల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతురాలి కుటుం బంపట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన మహిళ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, తక్షణ సాయాన్ని ప్రకటించి, ఉపాధి కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పలుమార్లు అడిగినా పట్టించుకోరా

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పశువుల సంరక్షణకు గోకులం షెడ్డు మంజూరు చేయాలని పలు మార్లు అడిగినా పట్టించుకోవడం లేదని పెద్ద కడబూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త పంగ రామాంజినేయులు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పశువుల అధికంగా ఉన్నాయని, వాటి సంరక్షణ కోసం గోకులం షెడ్డును మంజూరు దరఖాస్తు చేసి ఏళ్ళు గడిచాయని తెలిపారు. అయినా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా టీడీపీలో ఉంటూ పార్టీ విజయం కోసం తాను సైనికుడిలా పని చేశానని, అయినా గోకులం షెడ్డు మంజూరు కాలేదన్నారు. పార్టీలో వర్గాలు ఉండడం వల్ల ఓ నాయకుని దగ్గరకు వెళితే నీవు నా వర్గానికి చెందిన వాడు కాదని నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. టీడీపీలో వర్గాల మూలంగా సామాన్య కార్యకర్త ఏ నాయకుని దగ్గరకు వెళ్లాలో అర్థం కాక మానసిక ఆవేదనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా మంత్రాలయం ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పందించి అధికారులతో మాట్లాడి తనకు గోకులం షెడ్డును మంజూరు చేయించాలని ఆయన కోరారు.

పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - సి.బెళగల్ : కోటి సంతకాల సేకరణలో భాగంగా మండల పరిధిలోని పోలకల్ గ్రామానికి వైసీపీ నాయకులు శుక్రవారం రానున్నట్లు సి.బెళగల్ వైసీపీ మండల కన్వీనర్ ఆర్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వైసీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ ఆదిమూలపు సతీష్, మండల పరిధిలోని ఆయా గ్రామాల వైసీపీ నాయకులు శుక్రవారం పోలకల్ గ్రామంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా గ్రామంలో పర్యటిస్తున్నట్లు ఆర్.సోమశేఖర్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను చేపట్టడంతో ప్రైవేటీకరణను ఉపసంహరించు కునేందుకుగాను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి నాయకులు పోలకల్ గ్రామానికి వస్తున్నట్లు ఆర్.సోమశేఖర్ రెడ్డి తెలిపారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నవంబర్ 10 తేదీన జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి సి.అశోక్ కోరారు. గురువారం ఏఐఎస్ఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు వివిధ కళాశాలల్లో నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి హిందూపురం బస్సు యాత్రలో భాగంగా నవంబర్ 10వ తేదీ కర్నూలు నగరంలో ఎస్టిబిసి మైదానంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పిపిపి) విధానంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.590 తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అభి సహాయ కార్యదర్శి మధు కోశాధికారి వీర, మునిస్వామి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన తహసీల్దార్

విశాలాంధ్ర - నందవరం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ కె.శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట ఏజెన్సీ కచ్చితంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, మధ్యాహ్నం భోజనంలో ఏవైనా తప్పులు జరిగితే కచ్చితంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షించి, ఏజెన్సీకి తగిన సూచనలు అందించాలన్నారు. భోజనం బాగా చేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో సహా భోజనాన్ని తిని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విరుపాక్షి, ఉసేని, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు యూఎన్‌వో అప్రిసియేషన్ అవార్డు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : స్వర్ణాంధ్ర 2047లో పాల్గొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఏపీ హెచ్ఆర్డిఐ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు రెండు పర్యాయములు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, ఫండమెంటల్ రూల్స్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై శిక్షణ ఇవ్వడం జరిగింది. 2024-25 విద్యా సంవత్సరానికి కళాశాల ఉత్తీర్ణత శాతం 82.08శాతం పొందడానికి కృషి చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి కళాశాల అడ్మిషన్స్ 582కు చేరుకోవడానికి దోహదపడ్డారు. కళాశాలలోని సిజిటి గ్రూప్ ఆధ్వర్యంలో విద్యార్థులచే తయారు చేయబడిన హ్యాండీ క్రాఫ్ట్ వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేయగా ప్రభుత్వ విద్యా సంస్థల నుండి 5 వేల మందికి పైగా ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు లెంపీ బస్తిపాటి నాగరాజు, అప్పటి జిల్లా కలెక్టరు రంజిత్ బాష, వారి కార్యాలయ సిబ్బంది, కర్నూలు జిల్లా డివిఇఒ, ఆర్ఐఓ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - నందవరం: మండల నూతన ఎస్ఐ యం.తిమ్మారెడ్డిని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డిలు శాలువా, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. శాంతి భద్రత విషయంలో కఠినంగా వ్యవహరిస్తేనే, అందరికీ మంచి జరుగుతుందని, అందుకు తమ తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. కనకవీడు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి రఘుమూర్తి స్వామి, టిడిపి యూనిట్ ఇన్ ఛార్జ్ డబ్బా ఈరన్న, హాళహర్వి గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు, ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గజేంద్ర రెడ్డి, రామకృష్ణారెడ్డి, శంకరమ్మ, జబ్బర్, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

డిసెంబర్ 15 నాటికి బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ తాత్కాలిక మరమ్మతులు

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని ప్రజల దాహార్తి తీర్చే బసాపురం తాత్కాలిక మరమ్మత్తులు డిసెంబర్ 15న నాటికి పూర్తి చేస్తామని మున్సిపల్ కమిషనర్ కృష్ణ కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ సీహెచ్ లోకేశ్వరి అధ్యక్షతన 40 అంశాలతో కూడిన అజెండాపై సాధారణ సమా వేశం జరిగింది. బసాపురం ట్యాంక్ తాత్కాలిక మరమ్మత్తులు పూర్తి చేసి వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి పనులను పూర్తిగా చేసి నీటి పంపింగ్ చేయాలని కౌన్సిలర్లు సందీప్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి అధికారులను కోరారు. ఆదోనిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు వైసీపీ కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పార్థసారథి వైసీపీపై బురద జల్లి ప్రయత్నం చేయడం సబబు కాదని, జిల్లా కేంద్రం ఏర్పాటుకు దీక్ష చేసేందుకు తామంతా సిద్ధమని, కౌన్సిలర్లు ఏక అభిప్రాయంతో తీర్మానం చేయడం జరిగిందని 36వ వార్డు కౌన్సిలర్ సందీప్ రెడ్డి అన్నారు. వార్డులో అభివృద్ధి పనులు ఇంకా చేయా లని 15వ వార్డు కౌన్సిలర్ హసీనాబాను చైర్ పర్సన్, అధికారులను కోరగా రోడ్లు వేసిన చోటే వేయమని, మీ వార్డులో ఎక్కడైనా మట్టి రోడ్లు ఉంటే చెప్పండి, రోడ్లు వేస్తామని చైర్పర్సన్ సమాధానం చెప్పడంతో కౌన్సిలర్ హసీనాబాను చైర్‌పర్సన్‌తో వాగ్వాదం చేశారు.

తాత్కాలిక పనులు ప్రారంభించాం, ప్రజలు సహకరించాలి - మున్సిపల్ కమిషనర్ కృష్ణ : బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ తాత్కాలిక పనులు ప్రారంభించడం జరిగిందని ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ కోరారు. డిసెంబర్ నాటికి తాత్కాలిక పనులు పూర్తి అయిన వెంటనే బసాపురం ఎస్ఎస్ స్టాండ్‌లో దశలవారీగా నీటి పంపించేస్తూ రాబు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ సత్యనారాయణ, మెడికల్ హెల్త్ ఆఫీసర్ సందీప్, డీఈ లు రామ్మూర్తి, రాజశేఖర్ రెడ్డి, అకౌంట్ ఆఫీసర్ రవీంద్ర, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి సాధికారతే డీఈఎఫ్ లక్ష్యం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: దివ్యాంగుల సంక్షేమాభివృద్ధి, సాధికారతే డీఈఎఫ్ లక్ష్యమని రాష్ట్ర డీఈఎఫ్ అధ్యక్షులు బీసీ నాగరాజు అన్నారు. రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం అధ్యక్షులు బిసి నాగరాజు అధ్యక్షతన పట్టణంలోని ఏపి ఎన్జీఓస్ ఆఫీసులో బుధవారం డిఈఎఫ్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఇబ్బందులు, మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలని, దివ్యాంగుల సాధికారతలో భాగంగా హక్కులు, రాయితీ, రిజర్వేషన్లు, నిధులు సాధన కోసం ఎమ్మిగనూరు తాలుకా, పట్టణ, మండలాల డిఈఎఫ్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర డీఈఎఫ్ ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్ మాట్లాడుతూ నేడు అన్ని సామాజిక, శాస్త్ర, విద్య, వైద్య, ఉపాధి మొదలైన అన్ని రంగాల్లో దివ్యాంగులు సకలాంగులతో సమానంగా సత్తా చాటుతున్నారన్నారు. ఎమ్మిగనూరు తాలుకా అధ్యక్షులుగా శాకం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా డి.ఇస్మాయిల్, ఎం.రంగన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా జీఎండి ముస్తక్, ఇ.రాజశేఖర్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా వి.చెన్నప్ప, ఇసి మెంబర్స్‌గా కె.బసవరాజు, జి.గోవింద్, ఇ.ఈరన్న గౌడ్, కె.నర్సింహులు, తాలుకా మహిళా కన్వీనర్‌గా ఎం.లక్ష్మీ, కో-కన్వీనర్‌గా బి.సరోజమ్మ, టౌన్ కన్వీనర్‌గా దూదేకుల ఇస్మాయిల్, కోకన్వీనర్‌గా సుడిగుండు రామదాసు, మండల కన్వీనర్‌గా ఎం.రామకృష్ణ, కోకన్వీనర్‌గా సయ్యద్ ఉసేన్, నందవరం మండల కన్వీనర్‌గా టి.భీమేష్, కోకన్వీనర్‌గా ఎస్.సురేష్, గోనెగండ్ల మండల కన్వీనర్‌గా మంగలి రంగన్న, కోకన్వీనర్‌గా కె.శ్రీనివాసులు తదితరులను ఎన్నుకున్నారు.

వైసీపీ కొత్త ఇంచార్జీగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి

విశాలాంధ్ర - నందవరం: ఎమ్మిగనూరు వైసీపీ నూతన ఇంచార్జీగా మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి మనవడు ఎర్రకోట రాజీవ్ రెడ్డిని నియమిస్తున్నట్లు సమాచారం. ఆయన ఇప్పటికే పెద్దాయన ఎర్రకోట చెన్న కేశవ రెడ్డి వెంట ఊరూరు తిరుగుతూ నాయకులు, కార్యకర్తల, ప్రజలతో మమేకమవుతున్నారు. అందులో భాగంగా వైసీపీ అధిష్టానం ఇప్పటి నుండే పార్టీ బలోపేతాం కోసం రాజీవ్ రెడ్డిని నియమించినట్లు సమాచారం. రెండు, మూడు రోజులు ఇన్చార్జి పదవికి సంబంధించిన సమాచారం వస్తుందని పెద్దాయన చెన్న కేశవరెడ్డి వర్గీయులు తెలిపారు. ఇన్చార్జి మార్పు వస్తుందని సమాచారం అందడంతో ప్రస్తుత ఇన్ ఛార్జ్, మాజీ ఎంపి బుట్టా రేణుకమ్మ వర్గంలో తాలూక స్థాయిలో అలజడి మొదలైందని సమాచారం.

సెక్యూరిటీగార్డులకు కొత్త వేతనాలు అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్‌లో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కొత్తవేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. గురువారం కొత్తగా వచ్చిన ఈగల్ హంటర్ కాంట్రాక్టర్ శంకర్, మేనేజర్ కేజీ రెడ్డికి కార్మికులకు కొత్త వేతనాలు అమలు చేయాలని సెక్యూరిటీగార్డుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.ప్రణీత్ ఎం.రాజు, సురేష్, బాలరాజు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. మునెప్ప మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ వైద్యశాల, మెడికల్ కాలేజీ, ప్రాంతీయ కంటి వైద్యశాల, ఆదోని ప్రభుత్వ వైద్యశాల, ఆలూరు ప్రభుత్వ వైద్యశాల, ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాల, పత్తికొండ ప్రభుత్వ వైద్యశాల, కోడుమూరు ప్రభుత్వ వైద్యశాల వెల్దుర్తి ప్రభుత్వ హాస్పిటల్లో పని చేస్తున్న ఒప్పంద సెక్యూరిటీ గార్డ్స్‌కు జీవో నెంబర్ 138 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఈగల్ హంటర్ కాంట్రాక్టర్ శంకర్ మాట్లాడుతూ త్వరలోనే కార్మికులతో సమావేశం నిర్వహించి జీతభత్యాలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర - గూడూరు: దళారులను నమ్మి పత్తి విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని పెంచికలపాడు గ్రామ పరిధిలోని మంజీత్ జిన్నింగ్ పరిశ్రమలో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలును ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పత్తికి మద్దతు ధర రూ. 8110 ప్రకటించిందని రైతులు సద్వినియోగం చేసుకొని సీసీఐ కేంద్రాలలోనే పత్తి అమ్మకాలు చేపట్టాలని కోరారు. 8 శాతం తేమ ఉన్న పత్తికి వంద శాతం మద్దతు లభిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఏటీఎం నారాయణమూర్తి, కోడుమూరు మార్కెట్ యార్డ్ కార్యదర్శి సుందర రాజు, టిడిపి నేతలు బొజుగు సృజన్, గోపాల్ రెడ్డి, పెంచికలపాటి ఎంపీటీసీ, టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మార్కెట్ యార్డులోని అగ్ని ప్రమాదానికి గురైన గోనె సంచుల దుకాణాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. మార్కెట్ యర్డు చైర్మన్ మల్లయ్య, ఇతర ప్రతినిధులతో కలిసి ఘటనాస్థలిని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధిలో భాగంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉండాలంటే టెండర్స్ పిలిచి సిసి కెమెరాలు మెయిన్స్ పాంట్స్‌లో అమర్చి సక్రమంగా పని చేసే విధంగా చూడాలన్నారు. భద్రత విషయంలో ఇంకా ఎక్కువ సెక్యూరిటీ పెంచి పటిష్టంగా ఉండేలా చూస్తామన్నారు. ఎవరో కావాలని ఇంటెన్షనల్‌గా చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. త్వరగా దర్యాప్తు చేయించి వారిని పట్టుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. లీజుకు తీసుకున్న వ్యక్తికి కూడా బాధ్యత ఉండాలన్నారు. ఆయనకు జరిగిన నష్టాన్ని కలెక్టర్ తో మాట్లాడి న్యాయం చేసే విధంగా చూస్తామన్నారు.

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి : ఎమ్పీడీవో

విశాలాంధ్ర -గోనెగండ్ల: అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మండల ఎంపీడీవో మణి మంజరి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో అవినీతి నిర్మూలన పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పౌరులు, ప్రైవేటు రంగం వంటి వాటాదారులు అవినీతిని నిర్మూలించడానికి సమిష్టి కృషి చేయాలన్నారు. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని అన్ని సమయాల్లో నిజాయితీ మరియు సమగ్రత ప్రమాణాలకు కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో జీవితంలో అన్ని రంగాల్లో నిజాయితీ, చట్ట నిబంధనలను అనుసరిస్తామని, లంచం ఇవ్వము, లంచం తీసుకోమని, అన్ని పనులను నిజాయితీ, పారదర్శకంగా నిర్వహిస్తామని, ఏదైనా అవినీతి సంఘటనను తగిన ఏజెన్సీకి తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఆదోని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ఆదోని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్ బాష డిమాండ్ చేశారు. గురువారం కంట్రోల్ రూమ్ కూడలిలో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్ బాష మాట్లాడుతూ పీపీపీ విధానం ద్వారా ఆదోనిలో ఉన్న మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణకు పూనుకోవడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కళాశాల సీట్లను అమ్మకానికి పెట్టారంటూ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నారా లోకేష్, టీడీపీ ప్రతినిధులు ప్రచారాలు చేసుకొని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ విద్యను సామాన్యులకు అందుబాటులోకి తెస్తామని అనేక హామీలు ఇచ్చి, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడు తామని అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను విస్మరించడం తగదన్నారు. రాష్ట్రంలో 107, 108 జీవోల వలన మెడికల్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, అధికారంలోకి వచ్చిన వంద రోజులలోపే వాటిని రద్దు చేస్తామని సాక్షాత్తు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు హామీ ఇచ్చి, అవేమీ రద్దు చేయకుండా, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను మరింత అందనీ ద్రాక్షలా కూటమి ప్రభుత్వం మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోని మెడికల్ కళాశాల పట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించక పోవడం బాధాకరమని, కేవలం వారి స్వార్థ ప్రయోజనాలకు ప్రభుత్వ పెద్దల వద్ద మోకరిల్లుతున్నారని, ఏమాత్రం కూడా ప్రజా ప్రయోజనాలు, నియోజక వర్గ అభివృద్ధిని పరితపించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఉపసంహరించుకొని, పీపీపీ విధానాన్ని రద్దుచేసి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆఫీస్ బేరర్స్ శరత్ కుమార్,రంగస్వామి, థామస్, దస్తగిరి, పట్టణ అధ్యక్ష, కోశాధికారిలు శ్రీకాంత్, శేఖర్, సహాయ కార్యదర్శిలు శివ,మోహన్, ఉపాధ్యక్షులు హుసేని, వినయ్, వీరేష్,గర్ల్స్ కమిటీ నాయకురాళ్లు భార్గవి, మౌని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 31, అక్టోబరు 2025

నంద్యాల యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల చాంద్ బాడ, క్రాంతిరేఖ గ్రంథాలయంలో రాష్ట్ర అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు షబ్బీర్ హుస్సేన్ పర్యవేక్షణలో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి రహీం ఆధ్వర్యంలో నంద్యాల యూనిట్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కరీముల్లా, ఉపాధ్యక్షులుగా ఖాజీ జమీల్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా రసూల్, మహిళా కన్వీనర్‌గా రుక్సానా, సహ కన్వీనర్‌గా సోఫియా, జాయింట్ సెక్రటరీగా సయ్యద్ జమీల్, కోశాధికారిగా హాఫిజ్ షోయబుజ్జమాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అడ్వైజరి కౌన్సిలింగ్ మెంబర్స్, జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి నూతన కార్యవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటా అనేది దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయుల ద్వారా నాణ్యతతో కూడిన విలువల ఆధారిత విద్య, క్వాలిటీ ఎడ్యుకేషన్ విత్ వ్యాల్యూస్ కోసం అహర్నిశం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతన అధ్యక్షులు కరీముల్లా మాట్లాడుతూ ఐటా విద్యార్థులలో నైతికతను, ఉపాధ్యాయులలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని, సంస్థ ఆశయ సాధనలో నా వంతు కృషి చేస్తానని, నంద్యాల యూనిట్ బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - శిరివెళ్ల: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు శిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లి గ్రామ పంచాయతీలో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వీరారెడ్డిపల్లి గ్రామంలోని పలువురు వైసీపీ శ్రేణులు ఇంటింటా పర్యటించి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించినట్లు మందాల శివారెడ్డి తెలిపారు. ఈ ఉద్యమానికి మెడికల్ మరియు ఐటీ విద్యార్థులు ఉద్యోగుల రైతులు సామాన్య ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. వీరారెడ్డి పల్లె గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేసిన అనంతరం కూటమి ప్రభు త్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మందాల శివారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకూ కోటి సంతకాల సేకరణ చేపట్టాలని పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపు మేరకు విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగుల నుండే కాకుండా ప్రజల నుంచి సైతం సంతకాలు సేకరించినట్లు మందాల తెలిపారు. ఈ సంతకాల సేకరణకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ శిబిరంలో సంతకాలు చేస్తున్నారని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని మందాల శివారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు ప్రముఖులు రైతులు నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుకు గుంత ప్రయాణానికి చింత

గ్రామ స్థాయి రహదారులు మొదలుకొని ప్రధానమైన ఆర్అండ్బి రహదారులు గుంతల మయంగా ఏర్పడి, రద్దీగా ఉండే రహదారులు ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. వాహనదారులు ప్రయాణికులు రహదారుల్లో రాక పోకలు కొనసాగించాలంటే బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఆదోని మండల పరిధిలో ఉన్న రహదారుల్లో నెలకొంది. ఆదోని నుంచి పత్తికొండ మీదుగా గుత్తి, అనంతపురం, తిరుపతి వంటి ప్రధాన నగరాలకు వెళ్లే ప్రధాన రహదారి పట్టణానికి కూత వేట దూరంలో ఉన్న జీవనజ్యోతి ఆశ్రమం ముందు రహదారిపై భారీ గుంతలు ఏర్పడడంతో నిలుచున్నా వర్షపు నీరులో ప్రయాణం నరకయాతనగా ఏర్పడింది. సిరుగుప్ప రోడ్డు కట్టెల మండి సమీపంలో నడుము లోతు గుంత ఏర్పడి వర్షపు నీరు నిలుచుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఏ ఒక్క రహదారి చూసిన గుంతల మయాన్ని సంతరించు కున్నాయి. నిత్యం గుంతలుగా ఏర్పడడంతో వాహనాల ట్రాఫిక్ జామ్ బారులు తీరుతున్నాయి. రహదారులపై పలుచోట్లలో రైతు సరుకుతో వచ్చిన వాహనాలు బోల్తాపడిన సంఘటనలు, ప్రయాణికులు గాయాలపాలైన సంఘటనలు అనేకమైన సంఘటనలో నెలకొన్నాయి.

గత ప్రభుత్వం మాదిరిగే కూటమి ధోరణి: గుంతలుగా ఏర్పడ్డ రహదారులకు మరమ్మత్తులు చేపట్టడంలో గత వైసీపీ ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్య ధోరణి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అలవరుస్తుందని, ప్రజలు అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారు. సంక్షేమం పేరుతో రహదారులకు మరమ్మతులు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం చెందింది. భారీ గుంతలు ఏర్పడ రహదారుల్లో రోజురోజుకి అమాయక ప్రజల ప్రాణాలు బలి అవుతున్నా, పట్టీ పట్టనట్టు వ్యవహరించడం ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్యగా మలుచుకుంది. పాలకులకు ప్రజల ప్రాణాల కంటే సంక్షేమం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం పాలక పక్షాల వైఖరి విడ్డూరంగా ఉంది.

నాసిరకమైన రహదారుల నిర్మాణంపై అధిక గుంతలు: రహదారులను నాసిరకంగా నిర్మాణం చేపట్టిన ప్రాంతాల్లో అత్యధికంగా లోతైన అధిక గుంతలు ఏర్పడ్డాయి. రహదారి ఉపరితలంపై చిన్న చిన్న పొరలు ఏర్పడి వర్షపు నీరు చేరి కాలక్రమేనా పెద్దటి గోతులుగా ఏర్పడతాయి. అధిక వాహనాల రాకపోకల తో రహదారికి ఒత్తిడి పెరిగి రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోతుంది. రాజకీయ నేతలు, సంబంధిత శాఖ అధికారులు అక్రమ సంపాదన ఆశతో స్వలాభాల కోసం సంబంధిత కాంట్రాక్టర్‌తో చేతులు కలిపి నాసిరకమైన రహదారుల నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

గుంతలుగా ఏర్పడ్డ రహదారిపై ఎమ్మెల్యే మౌనం వీడాలి: ఆదోని మండల పరిధిలో ఉన్న గ్రామస్థాయి రహదారులు మొదలుకొని ఆర్అండ్బి రహదారుల్లో భార్య గుంతలు ఏర్పడి ప్రయాణాలు ప్రజలకు నరకయాతనగా మారినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే మౌనం పాటించడం పాలన కొనసాగించడం తనకు చేతగానితనంగా ప్రజలు భావిస్తున్నారు. గుంతలు ఏర్పడ్డ చోట సమస్య పరిష్కారానికి తాత్కాలికంగా కూడా మరమ్మత్తులు చేపట్టేందుకు చొరవ చూపకపోవడం ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి నిలువెత్తుగా చెప్పవచ్చు. ఎమ్మెల్యే గురువుకి తగ్గ శిష్యుడుగా మోదీని మించి ఉత్తుత్తి మాటలు చెప్పి ప్రజలను మెప్పిస్తు మోసాలకు ఒడిగడుతున్నాడని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి గుంతలుగా ఏర్పడ్డ రహదారికి కనీసం మరమ్మత్తులు చేపట్టి మా ప్రాణాలకు రక్షణ కల్పించాలని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు.

రహదారులకు మరమ్మతులు చేపట్టి రక్షణ కల్పించాలి - వీరాంజి, ఆటో డ్రైవర్ - ఆదోని పట్టణం : రహదారులపై భారీ గుంతలకు మరమ్మతులు చేపట్టి మా ప్రాణాలకు రక్షణ కల్పించాలి. వాహన మిత్ర వేసి చేతులు దులుపుకోవడం కాదు పాడై పోయిన రహదారులపై మా వాహనాలు దెబ్బతిన్నాయి పరిహారం చెల్లించాలి.

అభివృద్ధి శూన్యం.. ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ - మదిరి ఎల్లప్ప, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఎన్డీఏ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయింది. ఏ రహదారి చూసిన భారీ గుంతలు.. బిక్కు బిక్కు మంటూ ప్రజలు ప్రయాణాలు చేస్తున్నారు. తక్షణమే రహదారులకు మరమ్మతులు చేపట్టాలి సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం..

వర్షం తగ్గగానే మరమ్మతులు చేపడతాం: సాయి సురేష్ ఆర్అండ్బి జేఈ : అధిక వర్షాల వల్ల రహదారులు గుంతలు ఏర్పడి, రాకపోకలకు అంతరాయంగా ఏర్పడింది. వర్షాలు తగ్గగానే మరమ్మతులు చేపడతాము. హెవీ లోడ్‌తో వెళుతున్న వాహనాలు వలనే రహదారులు పూర్తిగా దెబ్బతింటున్నాయి. రవాణా శాఖ డిపార్ట్మెంట్ చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విశాలాంధ్ర - ఆదోని రూరల్

ప్రతి ఒక్కరూ పురమిత్ర యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం నగరాలు, పట్టణాల ప్రజల సౌకర్యార్థం, స్థానిక సమస్యలకు సులువుగా పరిష్కారం పొందేందుకు వీలుగా 'పురమిత్ర' యాప్‌ను రూపొందించిందని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలకకు సంబంధించిన సమస్త సేవలను కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, సులువుగా 'పురమిత్ర'లోనే సకల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇళ్లలో చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, ప్రజారోగ్యం, దోమలు, కుక్కల బెడద, రహదారులపై గుంతలు వంటి మొత్తం 119 రకాల సేవలు పురమిత్ర యాప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దీనిని ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, పురమిత్ర అని టైప్ చేస్తే యాప్ లభిస్తుందని తెలిపారు. ఫిర్యాదులను టైప్ రూపంలోనూ లేదా వాయిస్ రూపంలోనూ పంపేందుకు అవకాశం ఉందని, సమస్య ఫోటో తీసి జతచేస్తే అది ఆటోమేటిక్‌గా ఏఐ సాంకేతికత ద్వారా సంబంధిత ప్రాంతానికి చెందిన అధికారికి చేరుతుందని వివరించారు. ఈ యాప్‌ను పౌరులందరు వెంటనే డౌన్‌లోడ్ చేసుకుని నగరపాలక సేవలు సులువుగా పొందాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

నేడు మంత్రి బీసీ మండలానికి రాక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శుక్రవారం మండలానికి విచ్చేస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వర రెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని బెలుం గుహల వద్దకు శుక్రవారం ఉదయం 9 గంటలకు మంత్రి బీసీ వస్తున్నారని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమ గ్రామాలలో సమస్యలు ఉంటే మంత్రి బీసీకి విన్నవించాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలులో సమస్యలు ఉంటే మంత్రి గారికి తెలపాలని ఆయన కోరారు. **మండల అధికారులతో సమీక్ష:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం భవనం నందు రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మండల మండల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహిస్తారని ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 2.30గం లకు ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. మంత్రి బీసీ నిర్వహించే సమీక్ష సమావేశానికి మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

విజేతగా నిలిచిన జెడ్పీ విద్యార్థి వీరేంద్ర

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండలంలోని వివిధ జెడ్పీ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని 8, 9, 10 తరగతులు చదువుచున్న విద్యార్థులకు ముందుగా పాఠశాల స్థాయిలో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులతో మండలస్థాయిలో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి ఇందులో గెలిచిన వారితో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. వీరేంద్ర అనే విద్యార్థి అన్ని విభాగాలలో గెలుపొంది గురువారం మంత్రాలయంలో జరిగిన తాలూకా స్థాయిలో విజేతగా నిలిచారు. నవంబర్ 26న అసెంబ్లీలో స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహిస్తారని, వీరేంద్రకు అసెంబ్లీకి వెళ్లేందుకు అవకాశం లభించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యా కమిటీ చైర్మన్ స్వామిరాజు, విద్యార్థులు అభినందించారు.

పేదలకు అండగా ఉంటున్నాం : రాష్ట్ర మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో ఐదు మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. చెలిమిల అభినయ్ కుమార్ రూ.80,833, రంగమ్మకు రూ.1.20 లక్షలు, పద్మావతికి రూ.12,300, జె.విలియం కుమార్ రూ.30,541, అల్లూరి సరస్వతికి రూ.1,22,220ల చెక్కులు అందించారు. ఆపద సమయంలో కర్నూలు నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా సీఎం చంద్రబాబు నాయుడు చూసుకుంటున్నారని ఆయన అన్నారు. మాటిచ్చిన విధంగా సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు.

ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తుంది

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అంకితభావం తో పని చేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆయన తన కార్యాలయంలో లబిదారుడికి అందజేశారు. ఆస్పరి మండలం జోహారాపురం గ్రామానికి చెందిన తలారి విమల్ నాయుడు, వరలక్ష్మి దంపతులకు ఇటీవల కవల పిల్లలు జన్మించారు. పిల్లలు అనారోగ్యానికి గురి కావడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. అనంతరం వైద్య ఖర్చుల కోసం ఎంపీ నాగరాజును సంప్రదించి, ఆయన సిఫార్సుతో సీఎం రిలీఫ్ ఫండ్‌కి దరఖాస్తు చేసుకోగా పిల్లల తండ్రి విమల్ నాయుడు పేరిట రూ.65 వేల మంజూరు అయ్యాయి. దీంతో సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎంపీ నాగరాజు లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కర్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - పెద్దకడబూరు : విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామ సమీపంలో ఉన్న ఎస్ఎంఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎస్ఐ నిరంజన్ రెడ్డి, ఆదోని ఏఎంవీఐ ఆవేశ్ ఖాన్ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ సుశీలమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలో హైదరాబాదుకు తరలిరండి

విశాలాంధ్ర - చాగలమర్రి : సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాదులో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీకి భారీగా తరలి రావాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ పిలుపునిచ్చారు. పట్టణంలో గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు హైదరాబాద్ మీటింగ్ రావలసినదిగా పిలుపునిస్తున్నామన్నారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నవంబర్ 1వ తేదీన హైదరాబాద్‌కు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు పిచ్చేళ్ళ మేఘ ప్రతాప్, మండల ఎంఎస్‌పి అధ్యక్షుడు దండు హరినారాయణ, సీనియర్ నాయకులు సంజీవరాయుడు, ఎంఆర్‌పిఎస్ నాయకులు లక్ష్మీనారాయణ. వెంకటరమణ. ఓబులేసు,తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటను సీసీఐ విక్రయించండి

విశాలాంధ్ర - కోడుమూరు : రైతులందరూ పత్తి పంటలను రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి విక్రయించాలని మండల వ్యవసాయాధికారి ఎన్.రవిప్రకాష్ గౌడ్ రైతులకు సూచించారు. రైతులు తమ పత్తిని సిసిఐకి విక్రయించాలంటే ముందుగా ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో పత్తి పంట విక్రయానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు. గురువారం మండలంలోని లద్దగిరి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ రవిప్రకాష్ గౌడ్ రైతులతో కలిసి పత్తి,కంది తదితర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ప్రభుత్వ మద్దతు ధరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా విక్రయించాలంటే ముందుగా రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది లింగేశ్వరయ్య, భారతి, రైతులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం గొప్పది

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల ఎస్ఆర్ బిసి కాలనీలో ఉన్న పరివర్తన లైఫ్ సెంటర్ నందు హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి ఆహ్వాన మేరకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ డిఆర్ విద్యాసంస్థల అధినేత కొండారెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ దీర్ఘకాలం వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారులకు అయ్యప్ప దీక్షలో రావడం ఈ చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అదృష్టమన్నారు. ఈ కార్తీకమాసంలో ప్రతీ రోజు ఒక పూట అన్నదానం చేయడం దైవకార్యంతో సమానమ న్నారు. గురువారం ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మా ఆహ్వానం మేరకు చిన్నారులకు అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్డిఆర్ విద్యాసంస్థల అధినేత కొండారెడ్డికి ధన్యవాదాలు, అలాగే ఎంతోమంది నిరుపేదల విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మీరు ఈ కార్తీకమాసంలో అయ్యప్ప దీక్షలో పరివర్తన లైఫ్ సెంటర్ నందు అన్నదాన కార్యక్రమం చేయడం అనేది చాలా విశిష్టత కూడిన విషయమన్నారు.

మొక్కలు నాటి పరిరక్షించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ప్రతి ఒక్కరూ మొక్క నాటి దాన్ని పరిరక్షిస్తే సంపూర్ణ ఆరోగ్యం కల సహకారం అవుతుందని సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎస్బిఐ ఎమ్మెస్సార్ నగర్ బ్రాంచ్, క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ కళాశాల ఎన్సీసీ 9(ఎ) బాలికల బెటాలియన్ సంయుక్త ఆధ్వర్యంలో క్లస్టర్ యూనివర్సిటీ క్రీడా మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్, బ్యాంక్ మేనేజర్ గద్దం రాజేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలు ఎంత ప్రశాంతమైన వాతావరణంలో పెరిగితే అంత మంచి గాలి వేస్తుందని, దీని ద్వారా మనిషి ఆరోగ్యం మరింత మెరుగు పడుతుందని అన్నారు. సరైన చెట్లు లేక పర్యావరణం కలుషితమై చాలా నగరాల్లో భయంకరమైన వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఎస్బిఐ ఎమ్మెస్సార్ నగర్ బ్రాంచ్ మేనేజర్ గద్దం రాజేష్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఇక నుంచి తమ పరిసరాల్లో తలా ఒక మొక్క నాటి పరిరక్షించాలని సూచించారు. క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బీఆర్ ప్రసాద్ రెడ్డి గతంలో చెట్లు ఎక్కువగా ఉండటం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉండే వారన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ డాక్టర్ నాగరాజ్ శెట్టి, సిల్వర్ జూబ్లీ 9(ఎ) ఆంధ్ర బెటాలియన్ సిటిఓ డాక్టర్ బి.అనూష, క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ఆర్థిక శాస్త్రం అధ్యాపకులు డాక్టర్ ఎల్లా కృష్ణ పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - మిడుతూరు: మొక్కజొన్న పంట సాగు చేపట్టిన రైతుల కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వము కల్పించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సీపీఐ(ఎమ్మెల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన మిడుతూరులో ఆరబోసిన మొక్కజొన్నలను పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేపట్టారని, ఈ పంటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటం ద్వారా రూ. 2400 గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం విస్మరించారని విమర్శించారు. దళారులు, వ్యాపారులు రైతుల నుండి క్వింటా ధర రూ.1700 కొనుగోలు చేస్తున్నారని, ఆ ధర రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదన్నారు. ప్రభుత్వం ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున దళారులు, వ్యాపారులు రైతుల నుండి తీసుకున్న స్టాకును అలాగే ఉంచుకొని, ఈ కొనుగోలు కేంద్రాల్లో అధిక డబ్బులకు అమ్ముకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి చంద్రశేఖర్, సోమన్న, నాగరాజు, వెంకటస్వామి, రైతులు ఎల్ల నాగన్న, నాగేశ్వర్ రెడ్డి, మౌలాలి, గోకారి, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లోపు పంట నష్టం అంచనా

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: తుఫాన్ ప్రభావం వల్ల రైతులు పంటలు వేసి నష్టపోయిన అంచనా వివరాలను 24 గంటల్లోపు సేకరించి నివేదిక ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు వ్యవసాయ అధికారులకు నంద్యాల ఆర్డిఓ చల్లా విశ్వనాథ్ ఆదేశించారు. గురువారం మండలంలోని కానాల గ్రామంలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలైన వరి మొక్కజొన్న మినిము అలాగే దెబ్బతిన్న ప్రతి పంటకు నష్టపరిహారం వచ్చేందుకు కృషి చేస్తామని అందువల్ల ఏ రైతు ఆందోళన చెందవద్దన్నారు. అందువల్ల మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనాను రేపటిలోగా పూర్తిచేసి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు పంపాలన్నారు. ముఖ్యంగా పంట నష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతుకు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా వివరాలు సులభంగా నమోదు చేయవచ్చునని కావున వ్యవసాయ అధికారులు ప్రతి రైతును సంప్రదించి ఆధార్ కార్డులు పరిశీలించి పంట నష్టం అంచనా వివరాలను పూర్తి చేయాలని గుర్తు చేశారు. ఆర్డిఓ వెంట తాసిల్దారు శ్రీవాణి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు, వ్యవసాయ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి విస్తరణకు సహకరించండి : మంత్రి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ: నగరంలోని కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టే రహదారి విస్తరణకు భూమి, భవన యజమానులు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి రహదారి విస్తరణ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రద్దీ రోజు రోజుకూ పెరుగుతోందని, దాన్ని తగ్గించేందుకు రహదారి విస్తరణ అవసరం ఉందన్నారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందని, బాధితులందరూ సహకరిస్తే పనులు వేగంగా పూర్తి చేయగలమని తెలిపారు. మొత్తం 180 పైగా ఆస్తులు విస్తరణలో ప్రభావితమవుతున్నాయని, ప్రస్తుతం ఉన్న రహదారిని 50 అడుగుల వరకు విస్తరించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో 175 మీటర్ల వరకు విస్తరణ పనులు చేపడుతున్నామని వివరించారు. ఆస్తి కోల్పోయే బాధితులకు ఆస్తి విలువకు నాలుగు రెట్లు విలువైన టిడిఆర్ బాండ్‌లు జారీ చేస్తామని, భవనాల నష్టం విషయంలో ఆర్అండ్‌బి శాఖ తరపున నష్ట పరిహారం అందిస్తామని తెలిపారు. పూర్తిగా ఆస్తి కోల్పోయే వారికి నగర పరిధిలోనే ప్రత్యామ్నాయ స్థల కేటాయింపు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని, సందేహాలను అధికారులు నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. త్వరితగతిన బాధితులు ముందుకు వస్తే, అందరికీ ఒకేసారి న్యాయం చేయడానికి వీలవుతుందన్నారు. అందరూ నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, కార్పొరేటర్లు పరమేష్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.